19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 15 మార్చి 2025 | పేజీలు : 8

## అర్ధరాత్రి జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

◆కోరుట్ల, మెట్ పల్లి పోలీస్ స్టేషన్లను పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 14 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మరోసారి తన మార్క్ చూపించారు. గురువారం అర్ధరాత్రి జగిత్యాల టౌన్, కోరుట్ల, మెట్ పల్లి పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అర్ధరాత్రి సమయంలో పోలీసుల పెట్రోలింగ్, గస్తీ పరిస్థితి ఏవిధంగా ఉందని ప్రత్యేక్షంగా పరిశీలించారు. అనంతరం మెట్ పల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి, జిడి బుక్కు పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బంది వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా పోలీసులు విధులు నిర్వర్తించాలని, డయల్ 100 కాల్స్ పట్ల లక్షణమే స్పందించి సంఘటన స్థలానికి సాధ్యమైనంత త్వరగా చేరుకోవాలని ఎస్పీ సూచించారు.

## మండుతున్న ఎండలతో తస్మాత్ జాగ్రత్త




◆ఐదు రోజులపాటు అత్యధిక ఉష్ణగ్రతలు
◆ఉత్తర తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 14 :** వేసవి ఎండలు ముదురు తున్నాయి.ఐదు రోజులపాటు అధిక ఉష్ణగ్రతలు 40నుండి 43 డిగ్రీల వరకు పెరగనున్నాయని,ప్రజలు ఎండలతో జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది.ఉత్తరతెలంగాణలోనికరీంనగర్, జగిత్యాల,పెద్దపల్లి,మంచిర్యాల తదితర జిల్లాల్లో 43 డిగ్రీల ఉష్ణ గ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.వేసవిప్రారంభదశలోనే ఎండలుఇంతగాముదిరితే వచ్చే ఏప్రిల్, మేనెలల్లో ఎండ తీవ్రతఎలా ఉంటుందో తలుచుకుంటే భయమేస్తుంది. అప్పటి వరకు నిప్పులా ఎండలుమండేపరిస్థితి నెలకొంది.ఎండలుముదరడంతోవేడి ఉక్కపోత,భరించలేక మొ న్నటి వరకు మూలన పడేసిన కూలర్లు రిపేర్ చేస్తుండగా,కొంత మంది ఎ,సిలు బిగించుకొనే పనిలో పడ్డారు. గతంలో కంటే ఈ

2లో

## అల వైకుంఠపురం...ఇల ధర్మపురి..

◆ భక్తజన సంద్రమైన క్షేత్రం

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రం బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా,శుక్రవారం నిర్వ హించిన శ్రీ యోగానంద నృసింహుని తెప్పోత్సవ, డోలోత్సవాల సందర్భంగా, అపర వైకుంఠపురియై అలరారింది. రాష్ట్రంలోని మారుమూలల నుండే గాక, రాష్టేతర ప్రాంతాల నుండి జానపదుల బృంద గానాలు, భగవన్నామ స్మరణలు, జయజయ ధ్వనాలు, మంగళ వాద్యాలు, భక్తి సంగీతాలు మమేకమై క్షేత్రంలో భక్తి పారవశ్యం అంబరాన్ని చుంబించింది. మొక్కులు చెల్లించడానికి గురు వారం రాత్రి నుండే తరలి వచ్చిన భక్తుల, యాత్రికులతో ఆదివారం ప్రాచీన క్షేత్రం అశేష జనసంద్రమైంది. నరసింహ శతక పద్యాలు, అన్నమయ్య కీర్తనలు, త్యాగరాజ కృతులు, భక్తి సంగీతాలు, హరికథా కాలక్షేపాలు, అలౌకిక ఆనం దాన్ని ఆస్వాదింపజేస్తూ, ఆధ్యాత్మిక లోకాల్లో విహరింప జేశాయి. బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన



కోరిన కోర్కెలు తీర్చే యోగా నంద నారసింహుని తెప్పోత్సవ, డోలోత్సవాల సందర్భంగా గోదావరిలో స్నానాలను సుదూర ప్రాంతాలకు చెందిన అశేష భక్తులు సంప్రదాయా చరణలో భాగం గా ఆచరించారు.దేవాలయాలలో గండాదీపం,వల్లుబండ, కోడె మొక్కులు, తలనీలాలు,పట్టెనామాలు, కోరమీసాలు తదితర మొక్కులను తీర్చుకున్నారు.

**బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు**

బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా ఆది వారం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం యాజ్ఞికులు పురుషోత్తమా చార్య, వేదపండితుల ఆధ్వర్యంలో అర్చకులు వివిధ ఆలయాలలో ఉదయాత్పూర్వం నుండి నిత్య హవన, యువాగ్ని ధ్యానం, సప్తజిహ్వ హోమం, అగ్నిజటార్ఘుట ఆధారాది పద్మాంతం యోగపీఠ హవనం, సమర్పించారు. అష్టాక్షరీ మంత్రన్యాస, ద్వాదశాక్షరీ మంత్రన్యాస హోమం, షోడశోపచార పూజలు, మూర్తి మూల మంత్ర హవనములు, నృసూక్త, పురుషసూక్త, విష్ణు సూక్త, భూసూక్త, నీలాసూక్త హవనములు, పరావార హోమములు,ఉత్సవ ప్రధాన హోమం, వ్యాహృతి హోమం, నిర్వహించారు.దేవాలయ గర్భగుడి



నుండి చండ, ప్రచండాది ద్వార పాలకులకు, నృత్య మంటప స్థిత దేవతలకు నివేద నాది కార్యక్రమాలు నిర్వహించారు. అనూహ్యంగా పెరిగిన రద్దీకి అనుగుణంగా దేవస్థానం పక్షాన టి టి డి ధర్మశాలలో నిర్వహించిన అన్నదానానికి పలువురు దాతలు బియ్యం, పప్పు, నూనె, కూరగాయలు తదితరాలను సమర్పించారు.

**ఆకట్టుకున్న సంగీత విభావరి**

బ్రహ్మోత్సవాలలో భాగంగా శేషప్ప కళా వేదికపై సంగీత రత్న కొరిడే నరహరి శర్మ ఆద్వర్యంలో నిర్వహించిన డాక్టర్ గుండి జగదీశ్ శర్మ, ద్వారా నిర్వహించిన సంగీత విభావరి ఆకట్టుకుంది.

## వైభవంగా యోగానందుని తెప్పోత్సవం

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ప్రసిద్ధ ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్స వాలలో భాగంగా శుక్ర వారం సాయంత్రం నుండి రాత్రి వరకు బ్రహ్మ పుష్కరిణిలో నిర్వహించిన శ్రీయోగానంద నరసిం హుని తెప్పోత్సవ, డోలోత్సవ కార్యక్ర మాలు వైభవోపేతంగా జరిగాయి. ఏటా సాయంత్రం నిర్వహించే స్వామి వారి తెప్పోత్సవ, డోలోత్సవాల సందర్భంగా, దేవస్థానం ఏసీ, ఈఓ సంకటాల శ్రీనివాస్ ఆద్వర్యంలో, దేవస్థాన ట్రస్టు బోర్డు అధ్యక్షుడు జక్కు రవీందర్,సభ్యుల పర్యవేక్షణలో, యాజ్ఞికులు పురుషోత్తమా చార్య, వేద పండితులు రమేశ్ శర్మ, ఉప ప్రధానా ర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్య, నంబి శ్రీనివాసా చార్యులు, వంశీ, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లక్ష్మీ నారసింహునికి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. సాయంత్రం 4 గంట లకు శ్రీయోగా నంద నారసింహ ప్రధానా ఆలయం నుండి వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో భక్తజనం తోడురాగా, నారసింహుని ఉత్సవ మూర్తులను బ్రహ్మ పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా కొని తెచ్చారు. అనంతరం ప్రత్యేక నూతన బహూకృత హంస వాహనంపై స్వామిని ఆసీనుల గావించి, కోనేటి నీటిపై అయిదు ప్రదక్షిణలు నిర్వహిం చగా భక్తి శ్రద్ధలతో కన్నులారాగాం చిన భక్తులు పూజా ద్రవ్యాలు సమర్పించి కైమోడ్పు లిడి తన్మయు లైనారు. తరువాత బ్రహ్మ పుష్కరిణి మధ్య వేదికపై గల భోగ మంటపములో

2లో

## జగిత్యాలలో ఘనంగా హెూలీ వేడుకలు

◆వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీలు
◆ రంగులు పూసుకుంటూ సంబరాలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 14 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం హెూలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకల ను పురస్కరించుకొని ఒకరినొకరు రంగులు చల్లుకొని ఆనందంలో మునిగి తేలారు. చిన్న పిల్లలు వీధుల్లో తిరుగుతూ తమ స్నేహితులకు రంగులు చల్లి హెూలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం బందోబస్తు చర్యలను చేపట్టింది.జగిత్యాల పట్టణ మున్సిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సభ్యులు ఒకరినొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపు కున్నారు.అటు జిల్లాలోని కోరుట్ల, మెట్ పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపల్ పట్టణ కేంద్రాల్లో హెూలీ సంబరాలను అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు రంగులు చల్లుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో....**

జగిత్యాల జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో ఘనంగా హెూలీ సంబరాలను కలెక్టర్ సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్.లత పలువురు ఉద్యోగ సంఘాల నాయకుల జిల్లా అధికారులతో ఘనంగా హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా రంగుల హెూలీ సంబరాల్లో

2లో

## గొదుర్ వీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా హెూళీ సంబరాలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 14 :** ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళావేదిక వద్ద గ్రామస్తులు పెద్దలు పిల్లలు ప్రతి ఒక్కరు రంగురంగుల కలర్స్ తో హెూలీ సంబరాలు జరుపుకున్నారు.మెట్పల్లి పట్టణంలో శుక్రవారం హెూలీ సందర్భంగా ప్రజలు హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు రంగులను చల్లుకుని ఆనందంలో మునిగితేలారు. ఆత్మీయ మిత్రులతో శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపల్లి వెంకటస్వామి ఉపాధ్యక్షుడు తడసిన ప్రవీణ్ క్యాషియర్ రాధారపు రాజు రైటర్ వల్ల కొండ శ్రీధర్ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హెూలీ వేడుకల్లో విషాదం

**-ఎస్సారెస్పీ కేనాల్‌లో మునిగి యువకుని మృతి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 14 :** జగిత్యాలలో హెూలి పండగ పూట విషాదం నెలకొంది. జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి డీ-64 ఎస్సారె-స్పీ కెనాల్లో సాగర్ గౌడ్ (30) అనే యువకుడు గల్లంతయ్యాడు. మిత్రులతో హెూలీ ఆడిన అనంతరం కెనాల్ లో స్నానానికి దిగారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో సాగర్ గల్లంతు కాగా మిగతావారు ఒడ్డుకు చేరారు. గల్లంతైన యువకుడి కోసం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టగా గొల్లపల్లి శివార్లలోని ఎస్సారెస్పీ కెనాల్ లో సాగర్ మృతదేహం లభ్యమైయింది. హెూలీ పండగ ఎంజాయ్ చేయడానికి వెళ్లిన యువకుడు నీట మునిగి మృత్యువాత పడటంతో జిల్లాలో విషాధ చాయలు అలుముకున్నాయి.

## స్టేట్ బ్యాంక్ ఎటిఎంలోకి దూసుకెళ్లిన కారు

**-ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో త్రుటిలో తప్పిన ప్రమాదం**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 14 :** రామగిరి మండలం సెంటనరి కాలనీ స్టేట్ బ్యాంకు ఏటీఎంలోకి శుక్రవారం కారు దూసుకెళ్లింది. సెంటనరీ కాలనీ ఎన్.సి క్వాటర్ చెందిన సింగరేణి అధికారి రవీందర్ కారు స్టేట్ బ్యాంకు ఎటిఎం లోకి దూసుకుపోవడంతో ఏ టీఎం యొక్క గద్దెకు ఢీకొని ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో త్రుటిలో పెద్ద ప్రమాదం నుండి రవీందర్ బయటపడ్డాడు. 108 సమాచారం అందించడంతో సిబ్బంది రవీందర్ ను సింగరేణి డిస్పెన్సర్కు చికిత్స నిమిత్తం తరలించారు. హెూలీ పండుగ సందర్భంగా బ్యాంకు సెలవు దినం కాగా అక్కడ జనం ఎవరు లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది.

# జగిత్యాలలో ఘనంగా హెూలీ వేడుకలు



**మొదటి పేజీ తరువాయి...** అందరూ భాగస్వాములై, పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం వారు ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, పలు యూనియన్ సంఘాల సభ్యులు,రెవెన్యూ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా హెూలీ వేడుకలు..**

జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూలీ పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తో ఉత్సహంగా, సంతోషంగా హెూలీ వేడుకలు నిర్వహించగా, హెూలీ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగుల పండుగ హెూలీ అందరికీ సంతోషం కలగాలని, మీ జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, వెలుగులను నింపాలని ఎస్పీ ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ వేడుకల్లో అదనపు ఎస్పి భీమ్ రావు, డీఎస్పీలు రఘు చందర్, రాములు, సిఐలు ఆరిఫ్ అలీ ఖాన్, రాం నరసింహారెడ్డి వేణుగోపాల్, సురేష్, కృష్ణారెడ్డి, రవి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**పిఆర్టియుటిఎస్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు..**

పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయులు హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, జిల్లా విద్యాధికారి రాములను కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 14 :** ధర్మపురి నియోజకవర్గం లోని ధర్మారం మండలం గోపాలరావు పేటలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటే శ్వర స్వామిబ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే అడ్లూరిలక్ష్మన్ కుమార్ చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ తో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకొనిప్రత్యేక పూజలునిర్వహిం చారు. అనంతరం నర్సింహుల పల్లె గ్రామంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి జాతర కార్యక్రమంలోపాల్గొ ని అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద వేయించిన విద్యుత్తు స్థంబాలను పరిశీలించారు.దేవాలయం వద్ద కరెంట్ పోల్స్ వేయించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేఅడ్లూరికి గ్రామప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఉమ్మడి వెల్గటూర్ మండలంకొండాపూర్ లో శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి కళ్యాణ మహెూ త్సవంలో, కిషన్ రావుపేట నాగపల్లి లక్ష్మీనారసిం హుడి రథోత్సవ జాతరలో విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ పాల్గొని పూజలునిర్వహించారు.ఆలయ అర్చ కులు, కార్యనిర్వాహకులు అడ్లూరిని శాలువాలతో సత్కరిం చి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ధర్మారం,వెల్గటూర్ మండలాల నాయకులు, ప్రజలుపాల్గొన్నారు.

## నూతన భవనాన్ని ప్రారంభించిన సిపి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 14 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో నూతనంగా నిర్మించబడిన ఇంటిని శుక్రవారం నాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రారంభించారు. ఈ నూతన భవనాన్ని కరీంనగర్ రూరల్ ఏసిపి గా విధులు నిర్వహిస్తున్న ఏఎస్పీ శుభం ప్రకాష్ కు కేటాయించగా అందులో అయన నివాసముండనున్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు కమిషనర్ తోపాటు రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపిఎస్, ఆర్ ఐ లు శ్రీధర్ రెడ్డి, సురేష్, పోలీసు హౌసింగ్ ఏ.ఈ. కన్నా తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా యోగానందుని తెప్పోత్సవం

**మొదటి పేజీ తరువాయి...**గల ఊయలలో స్వామిని ఆసీనుల జేసి డోలోత్సవాన్ని జరపగా భక్తులు జయజయ ధ్వనాలతో ప్రార్థించారు.ఉత్తర ద్వారం గుండా ప్రత్యేక క్యూలైన్ల ద్వారా, ఇరుకైన మార్గం గుండా లోనికి వెళ్ళి కట్న కానుకలను సమర్పించి దర్శనాలు చేసుకున్నారు. రాత్రి 9గంటల వరకూ కార్యక్రమం కొనసాగింది. అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగిన సందర్భంగా జగిత్యాల డీ ఎస్పీ రఘు చందర్ మార్గదర్శకత్వంలో, ధర్మపురి సీ ఐ రాం నారాయణ రెడ్డి పర్యవేక్షణలో, పలువురు సబ్ ఇన్స్ పెక్టర్లు, డివిజన్ లోని పెద్ద మొత్తంలో ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, హెూంగార్డులతో పాటు సెక్షన్ల ప్రత్యేక ఆర్మ్డ్ పోర్స్ తో ఎలాంటి అవాంఛనీయాలు చోటుచేసు కోకుండా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎస్పీ అశోక్ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలతో తస్మాత్ జాగ్రత్త

**మొదటి పేజీ తరువాయి...**వేసవిలో ఎండలు దంచికోట్టే పరిస్థితికనబడుతుంది.ప్రస్తుతం ఒక రకమైన వాతావరణంచోటు చేసు కుంది.పగలు,రాత్రంతావేడి ఉదయ త్వార్వం చల్లటివాతావ రణం చోటు చేసుకొంటూ సూర్యో దయంతోనే ఎండతీవ్రత ఒక్కసారిగా పెరగడంతో ప్రజలుఇబ్బంది పడుతున్నారు.ఈ వేసవి కాలం ప్రారంభ దశలోనే తాగు, సాగునీ టికి ఇబ్బందులుమొదలైనాయి. భూగర్భజలాలుఅడగంటి పోవ డం తో మంచినీటిబావులు,బోర్లలో, చేతిపంపుల్లో నీరు ఇంకిపో యేపరిస్థితిఉంది.ఇప్పటికే పలు గ్రామాల్లో తాగు నీటికి ప్రజలు, సాగునీరులేక పంటలు ఎండిపో యిరైతులుఇబ్బందిపడుతున్నారు. మార్చినెలలోనే ఇలాంటిక్లిష్ట పరిస్థితి ఉంటేఏప్రిల్,మేలోఎండ తీవ్రతకు బయటకురాలేనిపరిస్థితులు నెలకొనడం కాయం.ఎండలుముదిరేసమయానికే పంటలు కోతకు రావడం, మంచి రోజులు కావడంతో వివాహదిశుభకార్యా లకు తీవ్రమైన ఎండలతోప్రజలు అవస్థలకు గురికాక తప్పదని చెప్పవచ్చు.ప్రకృతి విరుద్ధమైన చర్యల వల్ల వాతావరణ కాలు ష్యం పెరిగి పర్యావరణం దెబ్బ తిని పలు మార్పులు సంబవిం చడమే ఇందుకు కారణమని చెప్పక తప్పదు. ఏది ఏమైనా ఎండల తీవ్రతతో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని,ఈ వేసవి లో ఉష్ణోగ్రతలు పెరిగేఅవకాశం ఉన్నందున ప్రభుత్వం ప్రజలను ఎప్పటికప్పుడుఅప్రమత్తంచేస్తూ వైద్య సేవలు అందుబాటులోఉండేవిదంగా,తదితర చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## దొరికిన మొబైల్ ఫోన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగింత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 14 :** రోడ్డుపై పడిపోయిన సెల్ ఫోను రామగిరి పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ ఐ ఈదునూరి స్వామికి శు క్రవారం అప్పగించారు. రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని టైర్ కొట్టు సమీపంలో శుక్రవారం రోడ్డుపై రెడ్మీ మొబైల్ ఫోన్ కనిపించడంతో నవాబ్ పేట గ్రామానికి చెందిన కట్ట మనోహర్ తన తండ్రి శ్రీనివాస్ తో కలిసి మొబైల్ ఫోన్ ను రామగిరి పోలీస్ స్టేషన్లో అప్పగించారు.దీంతో పోలీసులు మనోహర్ ను అభినందించారు. అలాగే దాని గుండా ఏదైనా వస్తువులు కానీ బ్యాగులు కానీ సెల్ ఫోన్లు దొరికినచో ఆయా పోలీస్ స్టేషన్లో అప్పగించి నీతి నిజాయితీ చాటుకోవాలని ఏ ఎస్ ఐ ఈదునూరి స్వామి కోరారు.

# సంప్రదాయ సంగీత సంపదను పరిరక్షించాలి

**-సాహితీవేత్త డాక్టర్ నర్సయ్య**



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ప్రాచీన ఆర్ష విద్యలకూ, సనాతన సాంప్రదాయాలకూ, అనాదిగా పట్టుకొమ్మగా నిలిచియున్న ధర్మపురి క్షేత్రంలో శాస్త్రీయ సంగీతాన్ని పరిరక్షించే గురుతర బాధ్యత ప్రతి ఒక్క సంగీతాభిమానిపై ఉందని సాహితీవేత్త, కవి పండితులు, విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సంగన భట్ల నర్సయ్య అన్నారు. ధర్మపురి క్షేత్రంలో దేవస్థానం ఎసి,ఈఓ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వంలోని ధర్మ కర్తల ఆధ్వర్యంలో, శేషప్ప కళా వేదికపై స్థానిక నాట్యమండలి సౌజన్యం తో మూడు రోజులపాటు నిర్వ హిస్తున్న నాదబ్రహ్మ త్యాగరాజ ఆరాధనోత్సవాల ప్రారంభ కార్యక్రమం లో, శుక్రవారం డా.నర్సయ్య మాట్లాడుతూ, మహామహుల జీవితాలను ఆదర్శంగా గైకొని, అనుసరించడం అవసరమని అన్నారు.వాగ్గేయ కారుడు కాకర్ల త్యాగరాజు కీర్తనలు, శ్రీరాముని పై ఆయనకుగల విశేష భక్తిని, వేదాల పై, ఉపనిషత్తులపై ఆయన కున్న జ్ఞానాన్ని తెలియ పరుస్తాయని, ఉపనయనం తరువాత తండ్రిగారి బోధలు, 18వ ఏట రామకృష్ణానంద పరబ్రహ్మం ఉపదేశం చేసిన రామ షడక్షరీ మంత్ర ప్రభావం, తల్లి అల వర్చిన భక్తి సంగీతాలు బాల్యంలోనే బీజాంకురాలై త్యాగ రాజస్వామి వారిలో మూర్తీ భవించాయని వివరించారు.త్యాగ బ్రహ్మం విద్యకోసం, తిరువా రూర్ నుండి తిరువయ్యూరు వెళ్లారు. అక్కడ సంస్కృతం, వేద వేదాంగములు ఆమూలాగ్రంగా పఠించి,శొంఠి వెంకట రమణయ్య వద్ద, భక్తిశ్రద్ధలతో సంగీతంలో ప్రావీణ్యం సంపాదించు కున్నారని, 96 కోట్ల శ్రీరామ నామ జపం ఆచరించి భగవద్దర్శనం, ఆశీర్వచనం పొందారని వివరించారు. త్యాగరాజ స్వామి పరమపదించిన దినమైన, పుష్య కృష్ణ పక్ష పంచమి నాడు, శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. కోరిడే నరహరి శర్మ మాట్లాడుతూ... వాగ్గేయ కారుల సంగీత సంపద వేదాలవలె పరమ పవిత్ర మైనదని, అమూల్య సంగీత సంపదను రక్షించడం భారతీయుల ధర్మమని అన్నారు. త్యాగరాజ ప్రతికృతి సంగీత, సాహిత్య ప్రతినిధులని, ఆయనకు సంగీతం సాహిత్యం పై గల పట్టును సోదాహరణంగా వివరించారు. హిందూ ధర్మాన్ని, సంస్కృతిని కళాకారులే కాపాడు కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. స్థానిక విద్వాంసులు తెలంగాణ త్యాగయ్య గా ప్రసిద్ధులు చాచం కిష్టయ్య గొప్పతనాన్ని ఆయన వివరించారు. ట్రస్టు బోర్డు చైర్మన్ జక్కు రవీందర్ మాట్లాడుతూ...దేవస్థానం పక్షాన అపర త్యాగరాజు చాచం కిష్టయ్య పేరిట సంగీత ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. పి సి సి నేత సంగనభట్ల దినేష్ మాట్లాడుతూ, ధర్మపురిలో సంగీత కళాశాల ఏర్పాటుకు, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ సహకారంతో కృషి చేస్తామన్నారు.అంతకు ముందు సంగీత విద్వాంసులు సంగీతజ్ఞులు,కళాకారులు లక్ష్మీ సమేత నారసింహ,త్యాగరాజు మరియు చాచం క్రిష్ణయ్యల చిత్రపటాలను చేతబూని, నరహరి శర్మ త్యాగ రాజ వేషధారికాగా, దేవస్థాన సంకీర్తనం నిర్వహించి, దేవస్థానంలోని శేషప్ప కళా వేదికపై వేద పండితులు బొజ్జా రమేశ్ శర్మ సాంప్రదాయ విధివిధాన పూజలొనరించారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్,దేవస్థాన అధ్యక్షుడు రవీందర్, సభ్యులు, నాట్య మండలి కార్యదర్శి, సంగీత రత్న కొరిడె నరహరిశర్మ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కళాకారులు అనంత కృష్ణ, రామయ్య,వేణుగోపాల్,కిషన్,అనిల్, అమర్, సంజీవ్,వెంకటేష్,సురేష్, పాల్గొన్నారు.నరహరి శర్మ, విధాత్రి, అనంత కృష్ణ,నర్సయ్య, త్యాగరాజ ఘన పంచరత్న మాలికను గానం చేశారు.

# ఉద్యోగ సంఘాలతో హెూలీ వేడుకల్లో కలెక్టర్

**జగిత్యాల ప్రతినిధి మార్చి 14 :** జగిత్యాల జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీసు లో ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్నరు.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత, పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు, జిల్లా అధికారులతో ఘనంగా హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.వేడుకల్లో కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్న ప్రజలకు హెూలీ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ ఉత్సవంలో అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎస్.లత,పలు యూనియన్ సంఘాల సభ్యులు, రెవెన్యూ ఎంప్లాయిస్ పాల్గొనీ వేడుకలను మరింత అందంగా తీర్చిది ద్దారు.హెూలీ సంబరాల్లో అందరూ భాగస్వాములై,పరస్పరం రంగులు చల్లుకుంటూఆనందాన్ని పంచుకున్నారు.



**బాలసదనం చిన్నారులతో కలెక్టర్ హెూలీ సంబరాలు..**

మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసదనం చిన్నారులతో జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత హెూలీ సంబరాలను నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారులు కలెక్టర్,జిల్లా యంత్రాంగా నికి రంగులుపూసి హెూలీశుభాకాంక్షలు తెలపగా పిల్లలకి మిఠాయి అందజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి. నరేష్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్, బాలసదనం ఉద్యోగులు మమత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి, సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి చిన్నారులతో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొనగ, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్, మ్యాన మహేష్, ఉద్యోగులు, నాయకులు, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హెూలీ జరుపుకున్నార.



**పి అర్టియు ఆధ్వర్యంలో.....**

పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు హెూలీ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భం గా పిఆర్టియుటిఎస్ రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ కలెక్టర్ బిఎస్ లతా, జిల్లా విద్యాధికారి రామును కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# విలేజ్ ప్రీమియర్ లీగ్‌లో జగ్గసాగర్ జట్టు గెలుపు

**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 14 :** విలేజ్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీ ఫైనల్ లో మెట్ పల్లి మండలంలోని జగ్గసాగర్ గ్రామానికి చెందిన పిఆర్ రైడర్స్ విజేతలుగా గెలుపొందారు.విలేజ్ ప్రీమియర్ లీగ్ లో కోరుట్ల నియోజకవర్గంలోని 72 గ్రామాలు తలపడగా శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో వెంపేట్, జగ్గసాగర్ రెండు గ్రామాలు తలపడగా విజేతగా జగ్గసాగర్ గ్రామానికి చెందిన పిఆర్ రైడర్స్ జట్టు గెలుపొందింది. వారిని గ్రామస్తులు అభినందించగా బిజెపి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్ రెడ్డి గెలుపొందిన జట్టుకు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన కొమ్ములపెల్లి శశి ను అభినందించి ట్రోఫీలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, రాజు, సాగర్, మహేష్,



శ్రీనివాస్ మరియు టీం సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 14 :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో పోలియో పండుగ పురస్కరించుకొని ఘనంగా బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు సభ్యులు ఒకరినొకరు రంగులతో ఆనందంగా ఉల్లాసంగా హెూలీ పండుగ జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు,గంగోని సురేష్, సాదుల్ల అంజయ్య ,జిందం ప్రతాప్ లక్ష్మణ్ పోతు సత్యనారాయణ ఆవుల శ్రీకాంత్ ,తుమ్మనపెల్లి రాజు,నాగరాజు,తుపాకుల రాజన్న పాల్గొన్నారు.

## హెూలీ వేడుకల్లో పూర్వ విద్యార్థులు

**-1992-93 పదో తరగతి పూర్వ విద్యార్థుల హెూలీ సంబరాలు**



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మార్చి 14 :** మెట్ పల్లి లో పదవ తరగతి ( 1992-93 ) పూర్వ బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పదవ తరగతి (1992-93) బ్యాచ్ వారు తమ సన్నిహితులకు ఒకరినొకరు రంగులను చల్లుకుని ఆనందంలో మునిగితేలారు. ఆత్మీయ మిత్రులతో హెూలీ పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ వేడుకలలో ఒకరినొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అత్యంతం హెూలీ వేడుకతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అత్మీయ మిత్రులు, పూర్వ విద్యార్థులు మహమ్మద్ ఆజీమ్, సుధాకర్, సంతోష్, హరి ప్రసాద్, వెంకటేష్, భుమేశ్వర్, సత్యనారాయణ, వేణుగోపాల్, పుల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోటేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా విద్యాధికారి






**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి, 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామిని శు క్రవారం జిల్లా విద్యాధికారి కె.రాము కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులు తీర్చు కున్నారు.ఫాల్గుణ పౌర్ణమి పురస్క రించుకొని కాశీలింగం, కోటేశ్వర స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలునిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం తోపాటు స్వామివారి శేషవస్త్రం అందజే శారు. అనంతరం గోదావరిలో పర్యాటక శాఖ బోటింగ్ లో కుటుంబసభ్యుల తో కలిసి విహరించారు. కార్య క్రమంలో ధర్మపురి మండల విద్యాధికారిణి, సీతాలక్ష్మి, ధర్మపురి మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు గజబీంకార్ గోవర్ధన్, దాసరి భీమయ్య, మ్యాన పవన్ కుమార్, వెల్గటూర్ సిఆర్పి వైద్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా నరసింహుని తెప్పోత్సవం,డోలోత్సవం

**-భక్త జనసంద్రంగా కోనేరు**
**-మారు మ్రోగిన గోవిందా నామ స్మరణ..**
**-వేలాదిగా తరలివచ్చిన భక్తులు..**





**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 14 :** ప్రాచీన పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గత ఐదు రోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి (యోగ)డోలోత్స వం, తెప్పోత్సవం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. సాయంత్రం వేళలో గోధూలి సమయాన స్వామి వారిని అందంగా అలంకరించిన సేవ లపై ఆసీను లు చేసి మేళతాళాలతో భక్తజనం తోడురాగా స్థానిక (కోనేరు )బ్రహ్మ పుష్కరిణి తీసుకువచ్చి కోనేరులో గల హంస వాహనంపై స్వామివారిని ఐదు ప్రదక్షిణలు చేసి తెప్పోత్సవం నిర్వహించగా భక్తజనం స్వామివారి ని అనుసరిస్తూ గోవింద నామ స్మరణలతో స్వామివారలకు బుక గులాలు చల్లి మొక్కలు చెల్లించారు. అనంతరం కోనేరు లో మధ్యగల భోగ మండపంలో స్వామివారిని అసిను లు చేసి డోల లూగించ డోలోత్సవం జరిపారు. స్వామి వారిని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తజనం తరలివచ్చి ఉత్సవం అనంతరం స్వామివారిని బారులు తీరి డోలోత్సవ స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ నేతృత్వంలో సిఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 ల మంది పోలీసుల తోఎస్ఐ లు ఉదయ్ కుమార్,శ్రీధర్ రెడ్డి, సతీష్, ఉమా సాగర్ లు భద్రత ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఎప్పటికప్పుడు భక్తుల ఏర్పాట్లు పర్యవేక్షించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామివారి ని దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులను సమన్వయం చేసి ఏర్పాట్లు పర్యవేక్షిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంఘనబట్ల దినేష్,వేముల రాజేశ్, బాధినేని రాజేందర్, చిపిరిశెట్టి రాజేశ్, బీఆర్ఎస్ నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,సంగి సత్తెమ్మ,ధర్మకర్తలు నేదునూరి శ్రీధర్,ఎదులపురం మహేందర్,రాపర్తి సాయి,స్తంభం కాడి గణేష్,గుడ్ల రవి,పవన్,గ్రామ పురప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**ధర్మపురికి భక్తుల తాకిడి....**

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు గత ఐదు రోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి ఐదో రోజు స్వామివారిని దర్శించేందుకు సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి పవిత్ర గోదావరి నదులు పుణ్యస్నాన ఆచరించి గోదావరి మాతను పూజించి అనంతరం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అన్ని అనుబంధాలయాల్లో వారు తీరి స్వామివారిని దర్శించుకొని స్వామివారికి పట్టణామాలు కోరవీసాలు మొక్కులు చెల్లించుకొని తలనీలాలు సమర్పించారు.

**భక్తులకు అన్నదానం....**

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన వేలాది మంది భక్తులకు స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో నిరంతరం అన్నదాన ప్రక్రియ కొనసాగుతుంది భక్తులకు అనుగుణంగా భోజనం ఏర్పాటు చేసి భక్తులకు అన్నదానం చేస్తున్నారు అన్నదానం చేసిన వ్యక్తులు ఆనందం వ్యక్తం చేశారు. శ్రీవల్లి సేవా సంస్థ సభ్యులు అన్నదాన మరియు భక్తుల క్యూ లైన్ లలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# సీనియర్ సిటీజేన్స్ హెూలీ సమ్మేళనం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 14 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో హెూలీ పండుగ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ మరి యు పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు ఘనంగా హెలీ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత ల ,ఆర్డీవో పి.మధుసూదన్ ,లను కలిసి వారికి హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ కార్యాలయం ఆవరణలో హెలీ సమ్మేళనం నిర్వ హించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సామాజిక అంతరాలకు అతీతంగా వయో భేదం లేకుండా అందరూ కలిసి చేసుకునే సామూహిక వేడుక హెలీ పండుగ అని అన్నారు. సాధారణ రోజుల్లో ఆర్థిక స్థాయిలు, హెూదా ల వల్ల కలవని వారు కూడా కుల మతాల కతీతంగా హెూలీ రోజున కలిసిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, సీనియర్ సిటీజేన్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కే.సత్యనారాయణ ,పెన్షనర్స్, సీనియర్ సిటీజేన్స్ నాయ కులు దేవేందర్ రావు, నారాయణ,కండ్లే గంగాధర్,దుబ్బేశం,పబ్బా శివానందం ,రాజ్ మోహన్,లక్ష్మీనారా యణ,ఒజ్జల బుచ్చిరెడ్డి,సౌడాల కమలాకర్,వెల్మల ప్రభాకర్ రావు,స్వామి,దేవా రెడ్డి, ఎం.డి.యాకూబ్,కస్తూరి శ్రీమంజరి, విజయలక్ష్మి,జలజ,బైరి రాధ, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రముఖుల ప్రత్యేక పూజలు

**-ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (14) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి అతి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళ్యాణ మహెూత్సవం నిర్వహించగా ప్రత్యేక పూజ కార్యక్రమంలలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సౌడల కమలాకర్, న్యాయవాదులు అలాల శంకర్, జిల్లపల్లి రాందాస్, కాంగ్రెస్ పార్టీ సేవా జిల్లా అధ్యక్షుడు అందె మారుతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్, యమాపూర్ సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న పలు పార్టీలకు చెందిన నాయకులు వ్యాపారవేత్తలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారి శేష వస్త్రం, శాలు వాలతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో అభివృద్ధి కమిటీ, దేవాలయ కమిటీ, పలువురు ప్రజాప్రతి నిధులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# వెల్గటూర్‌లో ఘనంగా రంగుల పండుగ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం తోపాటు గ్రామాల్లో యువత, ప్రజలు చిన్నా,పెద్దా తేడాలేకుండా హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పౌర్ణమికి ముందునుండే జాజిరి,కాముడు ఆట,పాటలతో ప్రజలు హెూలీ పండుగకు నాందిపలికారు. అనంతరం కామ దహనం గావించి,శుక్రవారం కాముని పౌర్ణమి పురస్కరించుకొని రంగులు చల్లుకొని హెూలీ పండుగను జరుపుకున్నారు. ఉదయం నుండే చిన్నారులు, యువకులతో పాటు పెద్దలు రంగులు పూసుకొని సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రం లో పోలీస్ సిబ్బంది, నాయకు లు, పాత్రికేయులు, వ్యాపారస్థ లు రంగులపండుగలో పాల్గొని రంగులు పూసుకుంటూ శుభా కాంక్షలుతెలుపుకొని ఐకమత్యం చాటారు.

## ఓంకారేశ్వర దేవాలయంలో వైభవంగా డోలోత్సవం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, మార్చి 14 :** మెట్ పల్లి పట్టణంలోని స్థానిక ఓంకారేశ్వర దేవాలయంలో శుక్రవారం స్వామివారి డోలోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి లక్ష్మీ దంపతులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాంబాబు సంతోషిని దంపతులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ పండుగ



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 14 :** ధర్మపురి పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం హెూలి పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్దలు తేడా లేకుండా రోడ్లపైకి వచ్చి కేరింతలు కోడుతూ రంగుల చల్లుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని సంబరాలు జరుపుకున్నారు. మహిళలు యువతులు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హెూలీ సంబరాలు జరుపుకున్నారు. నృత్యాలు చేస్తూ కేరింతల కొడుతూ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

## ఆర్టీసీ బస్సు నడపాలని డీఎంకు వినతి

చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 14 : గొల్లపల్లి మండలం వెంగళపూర్ మీదుగా ఆర్టీసీ బస్సు నడపాలని జగిత్యాలలో ఆర్టీసీ డిఎంకు భలబత్తుల కిషన్ వినతిపత్రం అందించారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం అమల్లో భాగంగా వెంగలాపూర్ మీదుగా ఆర్టిసి బస్సు నడపాలని కోరారు. జగిత్యాల నుండి లక్ష్మీపూర్, వెంగలాపూర్ నంది పల్లె, రా పల్లె గ్రామాలను కలుపుతూ బస్సు నడపాలన్నారు. తిరుగు ప్రయాణంలో రా పల్లె, నంది పల్లె ,వెంగలాపూర్ ,మల్లన్న పేట, శంకర్రావుపేట, లక్ష్మీపూర్ గ్రామాల మీదుగా జగిత్యాలకు వెళుతుందని కిషన్ డిఎంకు వివరించారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా హోలీ సంబురాలు

## -వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 14 :** ఎల్లారెడ్డిపేట మండలంలో హోలీ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు చిన్నారులు, యువత, మహిళలు తారతమ్యం లేకుండా రంగులు ఒకరిపై ఒకరు జల్లుకుంటూ తమ సంతోషాన్ని పంచుకున్నారు.హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు.యువత రంగులు జల్లుకుని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.విద్యార్థుల రంగులు జల్లుకొని ఆనందగా వేడుకలను ఆస్వాదించారు. మండలంలో పలు గ్రామాల్లో హోలీ ఈవెంట్స్ నిర్వహించుకున్నారు. యువత సందడి చేశారు.హోలీ సందర్భంగా మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, సింగిల్ విండో అధ్యక్షులు, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నేవూరి రవీందర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండే శ్రీనివాస్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయ్ , పందిళ్ళ లింగం గౌడు, వంగ గిరిధర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు నాయకులు బందారి బాల్ రెడ్డి, ఎడ్ల రాజ్ కుమార్, మండల రెడ్డి సంఘం అధ్యక్షులు గుండాడి వెంకట్ రెడ్డి, గన్న మల్లారెడ్డి మాజీ వార్డు సభ్యులు కోడి మోజు దేవేందర్, పందిళ్ల శ్రీనివాస్ గౌడ్, న్యాలకంటి దేవేందర్, ద్యాగం లక్ష్మి నారాయణ,గంట బుచ్చా గౌడ్, సుంకి భాస్కర్, బందారపు బాల్ రెడ్డి, ధర్మేందర్ ,గణేష్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సందుపట్ల లక్ష్మారెడ్డి, యమగోండ కృష్ణారెడ్డి,బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు నంది నరేష్, గౌడ సంఘం ప్రతినిధులు చిట్కూరి తిరుపతి గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడు, చింతకింది బాలకిషన్ గౌడ్, మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు బాద రమేష్ యూత్ అధ్యక్షులు వడ్నాల భాస్కర్జవాజి సంజీవ్,సోషల్ మీడియా ప్రతినిధి బీపేట రాజ్ కుమార్, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సి ఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్ ఐ రమాకాంత్‌లు శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

# మానవ హితం... రమజాన్ ఆశయం

మానవ హితం... రమజాన్ ఆశయమని, సమాజంలో అందరూ ఒకేలా ఉండరు. ఒకే చేతికున్న ఐదేళ్ళు సమానంగా లేనట్లే, మానవజాతికి చెందిన మనుషులంతా ఒకేలా ఉండరని మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్టు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. కొందరు సంపన్నులు కొందరు నిరుపేదలు, కొందరు విద్యావంతులు, కొందరు 'నిరక్షరాస్యులు, కొందరు దాతృస్వభావులు, కొందరు పిసినారులు, కొందరు బుద్ధిమంతులు, కొందరు బుద్ధిహీనులు, కొందరు అమీర్లు, కొందరు గరీబులు. ఇదేవిధంగా కొందరు సమఉజ్జీలు కూడా ఉంటారు. అందరినీ దేవుడు పరీక్షిస్తున్నాడు. ఒకరోజు అందరినీ సమావేశ పరిచి లెక్కతీసుకుంటాడు. ఎవరికి ఏస్థితి ప్రాప్తమైనా,వారుఅదే స్థితిలో పరీక్షించబడు తున్నారు. ఇదేవిధంగా దైవం వారికి బాధ్యతలు కూడా పంచాడు. విధులనూ నిర్ణయిం చాడు. అందులోభాగంగానే సదఖా, ఫిత్రా, ఖైరాత్, జకాత్ లాంటి వివిధ రూపాల్లో సమాజంలోని పేదసాదల చేయూతకు ఏర్పాట్లుచేశాడు. సమాజంలో అందరూ నిండుసంతోషంతో జీవితం గడపాలంటే, ఏదోఒకరూపంలో అలాంటివారిని ఆదుకోవాలన్న బలమైన ఆలోచన మనసులో జనిస్తుంది. అందుకే రమజాన్ నెలలో ఫిత్రాలు చెల్లిస్తారు. జకాత్ ఇస్తారు. రమజాన్ నెల చివరిరోజుల్లో పండుగనమాజుకు ముందు కుటుంబసభ్యులందరి తరఫున ఒకనిర్ణీత కొలతలో ధాన్యంగాని, రొక్కంగాని చెల్లించడాన్ని ఫిత్రాలని, సంవత్సరానికొకసారి తమనిల్వ ఆదాయంలోనుండి నూటికి రెండున్నర శాతం చొప్పున తీసి మానవ హితంకోసం ఖర్చుచేయడాన్ని జకాత్ అనీ అంటారు. సమాజంలో అందరూ సుఖసంతోషాలతో జీవితంగడపాలన్నది. ఈఫిత్రా, జకాత్ , సదఖ, ఖైరాత్ తదితర దానాల అసలు ఉద్దేశ్యం. రమజాన్ మాసంలో సత్కార్యాల పుణ్యఫలం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతుంది కనుక ఈఅవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఒక్కోసత్కార్యానికి 70 నుండి 700 వందల రెట్లవరకు పుణ్యఫలం లభిస్తుంది. అంతేకాదు, మనసులోని ఆర్తి, చిత్తశుద్ధినిబట్టి ఈ పుణ్యఫలం అసంఖ్యంగా పెరిగిపొయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఎందుకంటే దైవం బాహ్య ఆచరణలను అంతగా పట్టించుకో డు. అంతరంగంలోని ఆర్తిని, చిత్తశుద్ధిని మాత్రమే ఆయనచూస్తాడు. అందుకని దేవుడు మనకు కల్పించిన అవకాశాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటూ, సమాజంలోని సాటి మానవ సమూహం పట్ల, ముఖ్యంగా పేదసాదలు, బలహీన వర్గాల పట్ల బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. అదే రమజాన్ చెబుతున్నపాఠం



**వ్యాసకర్త**
**ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్**
**అధ్యక్షులు మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్టు కరీంనగర్ ఉమ్మడి జిల్లా**

# మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు ముజాహిద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**చురకలు విలేఖరి,హుజురాబాద్, మార్చి, 14 :**

హుజురాబాద్ పట్టణము లో మురాద్ నగర్ లో హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు వారి నివాసంలో ఇఫ్తార్ విందు మరియు విందు భోజనాలు హుజురాబాద్ పట్టణం ముస్లిం సోదరులకు ఈరోజు ఇఫ్తార్ విందు ఇంటి వద్ద ముస్లిం సోదరులకు ఇచ్చారు ఇట్టి కార్యక్రమములోనే హుజురాబాద్ పట్టణం ముస్లిం యువకులు మరియు మత పెద్దలు అధిక సంఖ్యలో భారీగా పాల్గొన్నారు మరియు ఇఫ్తార్ విందులో భాగంగా ప్రత్యేకంగా అన్ని మతాల కొరకు సుఖసంతోషాల కొరకు ప్రశాంత వాతావరణ ఉండడానికి ప్రత్యేక అల్లాహ్ తో దువా చేసిన మౌలానా మహమ్మద్ ముజల్మిల్ హుస్సేన్ సాహెబ్ దువా చేశారు ఇట్టి కార్యక్రమంలో ఇమాములు మహమ్మద్ షాకీర్ మహమ్మద్ నహి మిర్జా ఇమ్రాన్ బిగ్ మహమ్మద్ అమీర్ బాబా మహమ్మద్ అబ్దుల్ ఫహీమ్ ముస్లిం నాయకులు సయ్యద్ అబ్దుల్ అజీమ్ మున్ను ఏం డి ఫయాజ్ మహమ్మద్ ఇస్మాయిల్ మహమ్మద్ హబీబ్ మహమ్మద్ మురాద హుస్సేన్



మూషు ఎం డి అలీమ్ మహమ్మద్ అఫ్సర్ ఎండి నవాబ్ భాష బాబా మహమ్మద్ సలీం మహమ్మద్ మహమ్మద్ కాజా పాషా ఇమ్రాన్ ఖాన్ మజారుద్దీన్ మహమ్మద్ మా గుల్ హుస్సేన్ పాషా మహమ్మద్ అబ్దుల్ అజీజ్ బాబా మహమ్మద్ సలీం సయ్యద్ మక్సు దౌ సయ్యద్ ఇంతియాజుద్దీన్ సయ్యద్ అబ్దుల్లా మహమ్మద్ అబ్దుల్ హాలీ మహమ్మద్ ఖాజా అలీ అహ్మద్ ఇర్ఫాన్ బాబా తదితరులు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలీస్ కమిషనర్ రేట్లో హోలీ సంబరాలు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 14 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో హోలీ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగను పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కి రంగులు పూయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ అధికారులు, సిబ్బందికి రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ వేళ అధికారులు సిబ్బంది పరస్పరం రంగులు పూసుకోవడంతో పాటు బ్యాండ్ వాయిద్యాలతో పోలీస్ కమిషనర్, అధికారులు, సిబ్బంది, అందరు ఆనందం తో నృత్యాలు చేశారు. అనంతరం ఈ సంబరాల్లో పాల్గొన్న చిన్న పిల్లలకు పోలీస్ కమిషనర్ మిఠాయిలను అందజేసారు.ఈ హోలీ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషాలు, వెల్లువిరియాలని, ఈహోలీ పండుగ మీ జీవితాలను రంగులమయం చేయాలని తెలిపారు. ఈ వేడుకల్లో మంచిర్యాల డిసిప్ ఎ,బాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘువేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ , ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, టాస్క్ ఫోర్సు ఎసిపి మల్ల రెడ్డి , ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, సిసి హరీష్ , ఎస్.ఐ, ఆర్ ఎస్ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 14 :** కమాన్ పూర్, రామగిరి మండలాల్లో శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతోపాటు గుండారం, పేరా పల్లి, రొంపి కుంట, జూలపల్లి, పెంచగలపేట్, సిద్ధి పల్లె, రాజాపూర్, గొల్లపల్లి, సుందిళ్ల, ముత్యాల, జల్లారం, పెద్దంపేట, బేగంపేట, నాగేపల్లి ,కల్వచర్ల, రత్నాపూర్ ,సెంటినరీ కాలనీ పన్నూరు, తదితర గ్రామాల్లో హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో చిన్నారులు మరియు పెద్దలు రంగుల్లో మునిగితేలారు . అలాగే చాలా గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులు యువకులు హోలి వేడుకల్లో పాల్గొని రంగులను పోసుకోవడం జరిగింది. హోలీ వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో గస్తీ తిరగడం జరిగింది. ఈ వేడుకల్లో గంట వెంకట రమణారెడ్డి, వర్ల శ్రీనివాస్, కిషన్ రెడ్డి, ఆరేలి కొమురయ్య, ముత్యాల శ్రీనివాస్ ,తోట చంద్రయ్య ,తీగల సమ్మయ్య, బంకు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 14 :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ కు చెందిన గరిగంటి ఓదెలు(70) అనే వ్యక్తి శుక్రవారం తెల్లవారుజామున ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలకు వెళ్తే గత కొంతకాలంగా ఓదెలు మానసిక పరిస్థితి బాగులేనందున ఆయనను కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించిన అతని పరిస్థితి మారలేదు. దీంతో జీవితం పై అతనికి విరక్తి కలిగి శుక్రవారం తమ ఇంటి స్లాబ్ పై ఎక్కి నవారు పట్టేతో పిల్లర్ కు ఉరి వేసుకుని ఘాతకానికి పాల్పడ్డాడు. కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని ఓదెలు భార్య ఓదెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యాపార సంస్థల యజమానులు
# ప్రభుత్వానికి జిఎస్టి వృత్తి పన్నులను చెల్లించండి



**-తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**

**చురకలు విలేఖరి,హుజురాబాద్, మార్చి, 14 :** మార్చి నెలతో ఆర్థిక సంవత్సరం 2024 25 ముగియనున్న నేపథ్యంలో వ్యాపారుస్తులు పనులు చెల్లించడానికి వీలుగా ఈ నెలలో గతము నుండి వివిధ రకాల వ్యాపా రాలు చేసిన దానికి సంబంధించిన గూడ్స్ సర్వీస్ టాక్స్ మరియు వృత్తి పన్నులు వెంటనే మార్చి ఈ నెలలోపు అన్ని పన్నులను చెల్లించడానికి వ్యాపారుస్తులందరూ ముందుకు రావాలని ప్రభుత్వ ఖజానాలో మార్చి నెలలోపే అన్ని రకాల టాక్సు బకాయిల ను వెంటనే చెల్లించాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు వివిధ రకాల వ్యాపారాలు చేసిన వ్యాపారుస్తు లు అన్ని రకాల రిటర్న్ దాఖలు చేసిన దానికి సంబంధించిన ప్రభుత్వానికి చెల్లించవలసిన అన్ని రకాల పన్నులను మార్చి నెల లోపే చెల్లించాలని వ్యాపారుస్తులకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు మీరు బకాయి ఉన్న పనులను వెంటనే ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ ఖజానాకు వెంటనే జమ చేయాలని వ్యాపారస్తులకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు వివిధ రకాల వ్యాపారస్తులకు అన్ని రకాలుగా ప్రభుత్వ ఉద్యోగులు వారికి సలహాలు ఇవ్వటం వారికి ఏదైనా టాక్స్ ఎలా చెల్లించాలని వారికి ఏదైనా అనుమానం వచ్చినట్లయితే మీరు మీరు ఈ పద్ధతిలో చెల్లించాలని వారికి వాణిజ్య పనుల శాఖ అధికారులు వ్యాపారస్తులకు సలహాలు ఇవ్వడం జరుగుతుందని మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్న వ్యాపారస్తుల యజమానులకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారందరినీ కోరారు చాలామంది వివిధ రకాల వ్యాపారస్తులు జిఎస్టి లైసెన్స్ లో పొంది వ్యాపారం చేస్తున్నారు కనుక మీరు పతి వ్యాపారం చేసిన దానికి సంబంధించిన రిటర్న్ వాణిజ్య పనుల శాఖ కార్యాలయాలలో మీరు చేస్తున్న వ్యాపారానికి సంబంధించిన రిటన్స్ దాఖలు చేస్తున్నారు కనుక మీరు చేసిన వ్యాపారాన్ని బట్టి దానికి సంబంధించిన గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ మరియు వృత్తి పన్ను ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిల పన్నులను మార్చి నెలలోపే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వ్యాపార సంస్థల యజమానులకు విజ్ఞప్తి చేశారు.

# పండుగ రోజు కూడా రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 14 :** పండుగ రోజు కూడా బిఆర్ఎస్ పార్టీ రాజకీయం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి ఆరోపించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారంజిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాటలను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేయడం మీకు ఎంత వరకు సమంజసం అన్నారు.గతంలో మీరు 10 సంవత్సరాలు ప్రభుత్వం నడిపి మరి అప్పుడు ప్రతిపక్ష నాయ కులను సస్పెండ్ చేసి ఎంతమందిని అసెంబ్లీ నుండి బయటకు పంపించారో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు నియంత పాలన కొనసాగించి రైతులకు నీళ్లు ఇవ్వలేని మీరు ఇప్పుడు నీళ్ళ గురించి మాట్లాడుతే దయ్యాలు వేదాలు వల్లించినట్లుంధని ఆయన తీవ్రంగా విమర్శించారు.తొమ్మిదవ ప్యాకేజీ ద్వారా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎండిపోతున్న పంటలకు నీళ్లు అందిస్తే హర్షించ వలసిన మీరు విమర్శిస్తారా అని ఆయన ప్రశ్నించారు.అప్పుడు మీరు తొమ్మిదవ ప్యాకేజీ ద్వారా అప్పర్ మానేరు ను ఎందుకు నింపలేరని రాజన్న సిరిసిల్ల జిల్లా రైతుల పక్షాన గౌస్ బాయి ప్రశ్నించారు.ఒకసారి మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. మీరు చేసిన అరాచకాలవల్లే మిమ్మల్ని ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చివేశారన్నారు ఇప్పటికైనా కొంచెం బుద్ధి తెచ్చుకొని ప్రజల పక్షాన మీరు నిలిచి హుందంగా పెద్దన్న పాత్ర పోషించించాలన్నారు.ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వాన్ని ఇంకొకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని అలాగే మంత్రుల పైన గాని ఎటువంటి పిచ్చి పిచ్చి వాక్యాలు చేసినా ఊరుకునేది లేదని ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు.

# పారిశ్రామిక ప్రాంతాల్లో వెలసిన హరీస్ షాపులు

**-రంజాన్లో నోరూరిస్తున్న హలీం రుచులు**
**-ప్రతిరోజు లక్షల రూపాయల్లో వ్యాపారం**




**జబ్బార్ ఖాన్**
**చురకలు ప్రతినిధి, కమాన్ పూర్, పెద్దపల్లి జిల్లా**

హలీం... రంజాన్ మాసం లో లభించే అరుదైన వంట కం. ముస్లింలు సాంప్రదాయంగా భావించడంతో పాటు అన్ని మతాలవారు ఇష్టంగా తినడంతో ప్రాచుర్యం పొం వంది. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఇష్టపడే హలీంకు ఒకప్పుడు హైదరాబాద్ కేంద్రంగా ఉండేది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉమ్మడి కరీంన గర్ నగరంతో పాటు, పెద్దపల్లి,జిల్లా కేంద్రంతోపాటు రామగుండం, ఎన్టిపిసి ,గోదావరిఖని, మంథని, కేంద్రాల్లోనూ నోరూరించే హలీం హరీష్ రుమాల్ రోటి రెడ్ చికెన్ చిల్లి చికెన్ లెగ్ ఫ్రై వంటి నోరూరించే వాటిని తయారు చేయడం జరుగుతుంది.

**హలీమ్ తయారీ ఇలా...**

గోధుమ రవ్వ, వెయ్యి మటన్ (బోర్లెస్), పుట్నాల పప్పు (తినే శనగ పప్పు), గరం మసాలా, ఉల్లిపాయలు, కొత్త మీర, పుదీనాతో తయారు చేస్తారు. లేత పొట్టెలు దూలసం అయితే రుచి బాగా ఉంటుంది. మాంసాన్ని పెద్ద మందపాటి పాత్రలో 5 గంటల పాటు ఉడికిస్తారు.గోధుమ రవ్వ, పుట్నాల పొడి, గరం మసాల వేసి బాగా కలిపి మరో 9 గంటల పాటు ఉడికిస్తారు. బాగా మెత్తగా ఉడికిన తర్వాత ఈ మిశ్రమానికి నెయ్యి కలిపి మెత్తగా కలిసిపోయే వరకూ పొడవైన కర్రలతో రుబ్బుతారు.ఇరాన్ కు చెందిన హుస్సేన్ జాబిత్ 1947లో హైదరాబాద్లోని మదీనా సర్కి ల్లో హలీం విక్రయాలు ప్రారంభిం చాడు. తర్వాత కాలంలో 1956లో రంజాన్ మాసం. ప్రారంభమైన తొలిరోజు హలీం పేరుతో కొత్తవంటకాన్ని తయారు చేసి 25 పైసలకు ఒక పాత్రలో ఇవ్వడంతో దీని ప్రస్థానం ప్రారంభమై అయ్యింది.

**కోల్ బెల్ట్ ప్రాంతంలో చాలావరకు హలీం హరీష్ తయారు చేసే హోటల్లు వెలిశాయి.**


ఈ ప్రాంతంలో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన వారు హైదరాబాద్ నుండి హలీం హరీష్ తయారు చేసిన నిపుణులను తీసుకువచ్చి ఇక్కడ ప్రత్యేకమైన వంటకాలను చేస్తుంటారు. ముఖ్యంగా హలీం హరీష్ తో పాటు రుమాల్ రోటి మరియు లెగ్ పీసులు చికెన్ 65 రెడ్ చికెన్ వంటి రుచికరమైన వంటలు చేయడం జరుగుతుంది. పారిశ్రామిక ప్రాంతంలో నెలరోజుల పాటు ముస్లింలతో పాటు హిందువులు ఆయారుచులను ఆస్వాదిస్తారు.ప్రస్తుతం రామగుండం ఎన్టిపిసి గోదావరిఖని లక్ష్మీ నగర్ మంథని పెద్దపల్లి వంటి ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఈ వంటకాల హోటల్లు వెలిశాయి. నెల రోజులపాటు వ్యాపారం అనంతరం వీటిని చిన్న హోటల్ గా మారుస్తారు. ఎన్టిపిసి లోని మెజిస్టిక్ గుమగుమలాడే బిర్యానీ తో పాటు కద్దుకి ఖీర్ డబల్ కా మీఠా రౌడీ స్టిక్ చికెన్ వంటి వంటకాలకు బాగా క్రేజీ ఉంది. అలాగే మధ్యాహ్నం నుండే భోజన ప్రియులు హలీమ్ ప్రియులు బిర్యానీ వంటి వాటికి కస్టమర్లు రావడం జరుగుతుందని నిర్వాహకులు తెలుపుతున్నారు.

## బొగ్గు బాయిల మీద హోలీ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 14 :** పెద్దపల్లి జిల్లా లోని పలుబోగుబాయిల మీద హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎనిమిదవ కాలనీ ,సెంటినరీ కాలనీ, తోపాటు ఓపెన్ కాస్ట్ వన్ ఓపెన్ కాస్ట్ 2 మరియు అడ్డాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ వద్ద అధికారులతో పాటు వివిధ యూనియన్ల నాయకులు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. కార్మికులు అధికారులు కలిసి ఈ రంగుల హోలీ పండుగలో పాల్గొన్నారు. ఒకరికొకరు రంగులు పూసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.రామగుండం సింగరేణి సంస్థ ఆర్ జి త్రీ 3 ఓసిపి వన్ సైట్ ఆఫీసులో హోలీ వేడుకలు జరుపుకున్న ఐఎన్టీయూసీ నాయకులు ఆర్ జి 3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి సెంట్రల్ కమిటీ నాయకుడు గడ్డం తిరుపతి యాదవ్ ఫిట్ సెక్రెటరీ గునిగంటి వెంకటస్వామి ఎక్జ్క్యూటివ్ నెంబర్ వినయ్ సేఫ్టీ కమిటీ నెంబర్ ప్రవీణ్ రెడ్డి మరియు ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్‌ను సందర్శించిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 14 :** మంథని లోని మాల మహానాడు కమ్యూనిటీ హాల్ ను చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి శుక్రవారం సందర్శించారు.మంథని మాల మహానాడు నాయకుడు నూకల బానయ్య అనారోగ్యానికి గురికాగా ఆయనను శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా మంథని మాల మహానాడు నాయకుల కోరిక మేరకు మాల మహానాడు కమ్యూనిటీ హాల్ లో నాయకులను కలుసుకొని కొద్దిసేపు సంఘం కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గంలోని మాల మహానాడు నాయకులు నూకల శంకర్, కొవ్వూరి రాజలింగు, జంజర్ల రాజు, అప్పాల పోచమల్లయ్య, బోగే లింగయ్య, బడికెల నర్సయ్య, దాసరి గట్టయ్య, ముంత పోచయ్య, గడిపెల్లి అజయ్,దార మధు, జంజర్ల శంకర్,పొనగంటి రమేష్, దాసరి రాజేశం, నూకల సురేందర్, నూకల కమల్, ఆర్ల దేవేందర్, జంజర్ల సుదర్శన్, ఆర్ల క్రాంతి, కొవ్వరి వేణు ప్రసాద్, ఆర్ల జ్ఞాని తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వివేక్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 14 :** నూతన వధూవరులను చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశీర్వదించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తిలక్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూషనవేన రమేష్ గౌడ్ కూతురి వివాహం ఇటీవల జరగగా శుక్రవారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి రమేష్ గౌడ్ ఇంటికి వెళ్ళారు.నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివేక్ వెంట పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య,మాజీ జడ్పీటీసీ బండారి రాంమూర్తి, మాజీ సర్పంచ్ సయ్యద్ సజ్జాద్, బండారి సునీల్ గౌడ్, బాలసాని సతీష్, అడ్డగుంట శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

# ఎస్సీ షెడ్యూల్ కుల వర్గీకరణ చట్టబద్ధత చేపట్టాలి

**-ఎస్సీలో ఉన్న 59 కులాలకు సమానవాట కల్పించాలి**
**-ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ మాదిగ**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 14 : పద్మశ్రీ అవార్డ్ గ్రహీత మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ వర్గీకరణ అమలు అయ్యేవరకు ప్రవేశ పెట్టొద్దని నిరసన దీక్షలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెడుతుందని దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని ఎంఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ మాదిగ హెచ్చరించారు.ఎస్సీ షెడ్యూల్ కుల వర్గీకరణ చట్టబద్ధతకై ఎస్సీ లో ఉన్న 59 కులాలకు సమానవాట కల్పించాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు దీక్షలు చేపట్టి 5వ రోజుకు చేరుకుంది, వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ మాల మాదిగ ఉప కులాలకు సమాన వాట కల్పించకపోతే రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు పట్టిన గతి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టుతుంది అని థామస్ ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు అవును ప్రభాకర్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ ఎమ్మార్పీఎస్ సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు బదుగు లింగన్న తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు పావనపల్లి బాలయ్య చిట్యాల మధు సామల ప్రతాప్ మల్యాల శంకర్ ఎం లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో హోలీ వేడుకలు

**-రంగుల్లో మునిగి తేలిన చిన్న పెద్ద**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 14 : పెద్దపల్లి జిల్లాలో రంగుల కేళి రంగేళి హోలీ వేడుకలు అంబరాన్ని అంటేలా యువత కేరింతలు కొడుతూ నిర్వహించారు. శుక్రవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాలతో పాటు పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని రామగుండం 8వ కాలనీ సెంటినరీ కాలనీ తోపాటు మంథని పెద్దపల్లి కమాన్ పూర్ పట్టణాల్లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నారులు మహిళలు రంగులలో తడిసి ముద్దయి పోయారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాల మధ్య హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంగుల పండుగ రంగేళి హోలీ వేడుకలలో యువత ద్విచక్ర వాహనాలపై కేరింతలు కొడుతూ వేడుకలు నిర్వహించుకోగా పలువురు కాలనీలలో డీజే బాక్సులను ఏర్పాటు చేసి నృత్యాలు చేసి ఆనందించారు. ఒకరికొకరు రంగులు చల్లుకొని తమ లో ఉన్న ప్రేమను వ్యక్తపరిచారు. హోలీ వేడుకలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు యువత పాత్రికేయులు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో మహిళలు వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఏలాంటి అవాంచనియ సంఘటనలు జరగకుండా రామగుండం సిపి ఆదేశాల మేరకు ఆయా మండలాల్లో పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. సింగరేణి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. చిన్నారులు సైతం హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లాలో హోలీ వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఒకరు పీల్చుకున్నారు.

# బంజారుల ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

**-కదిలివచ్చిన గోర్ నాయకులు,గోర్ బంజరాలకు పెద్ద పండగే.. ! అదేంటంటే..**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 14 : గ్రామ గ్రామాలకు నడుమ గడియ దూరంలో ఉండే గిరిజన కుటుంబాలను ఒకే గూటికి చేర్చి సంబరాలు చేసే పండుగ హోలీ ...ఈ హోలీ ని గిరిజనులు ఎంతో ఘనంగా జరుపుకుంటారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ,యువకుల నుంచి వృద్ధుల వరకు ఈ హోలీ సంబరాల్లో పాల్గొని సందడి చేశారు. ఇలాంటి సంబరాలకు కేరప్ రాజన్న సిరిసిల్ల జిల్లా లో తండా. ఇక్కడ హోలీ స్పెషల్ ఏంటో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే.. పూర్తి వివరాల్లోకి వెళితే..హోలీ పండుగకు తండ తండాకు ఓ ప్రత్యేకత ఉంది పుట్టిన బిడ్డకు నామకరణం చేయాలంటే హోలీ పండుగ రావాల్సిందే ఘనంగా హోలీ ఆడాల్సిందేఆనందం, అప్యాయత, అనురాగం, అనుబంధం, అపూర్వం, ఆత్మీయత, అద్వితీయం, అందరి కలయిక.ఆకర్షితమైన అద్భుతమైన వేడుకలకు కేరాఫ్ హోలీ. గ్రామ గ్రామాలకు నడుమ గడియ దూరంలో ఉండే గిరిజన కుటుంబాలను ఒకే గూటికి చేర్చి సంబరాలు చేసే పండుగ హోలీ ఈ హోలీ ని గోర్ కుటుంబాలు ఎంతో ఘనంగా జరుపుకుంటారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ,యువకుల నుంచి వృద్ధుల వరకు ఈ హోలీ సంబరాల్లో పాల్గొని సందడి చేశారు. ఇలాంటి సంబరాలకు కేరప్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇక్కడ హోలీ స్పెషల్ ఏంటో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే.. పూర్తి వివరాల్లోకి వెళితే..రాజన్న సిరిసిల్ల జిల్లా లో గోర్ బంజారాల సంస్కృతి కి అద్దం పట్టే విధంగా సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఈ హోలీ సంబరాలు మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకున్నారు. హోలీ సంబరాలకు గోర్ బంజారాలు రూ. లక్షల్లో ఖర్చు చేస్తారు. మెదటి రోజు తెల్లవారుజామున మూడు గంటల నుంచే కాముని దహనం కార్యక్రమం ప్రారంభమవుతుంది. కుల పెద్దలైన%ొా% గేడియగా పిలవబడే తండా పెద్దలు లాంచనంగా ప్రారంబిస్తారు. పుట్టిన బిడ్డలకు నామకరణం చేస్తారు. తండాలో హోలీ రోజు నుంచి పుట్టిన ప్రతి బిడ్డకు మళ్లీ హోలీ పండుగ రోజు మాత్రమే నామకరణం చేయడంఆనవాయితీ. అప్పటివరకు పుట్టిన బిడ్డలకు నామకరణం చేయరు. మూడో రోజు తండా వాసులు రంగోలీ ఆడుతారు. కాముని దహనం చేసిన ప్రాంతం నుంచి సేకరించిన బూడిదను తండా యువకులు శరీరం పై చల్లుకుంటారు. ఆ తర్వాత రంగులు చల్లుకుంటు ఆడుకుంటారు.కార్యక్రమంలో పాల్గొన్న హనుమంతు నాయక్ గజన్ లాల్ నాయక్ హాజు నాయక్ రాజు నాయక్ రవిలాల్ నాయక్ గోపీనాయక్ అమృత లాల్ నాయక్ రాందాస్ నాయక్ రమేష్ నాయక్ బిక్కు నాయక్ ప్రకాష్ నాయక్ తిరుపతి మహేందర్ భూపతి గంగ చందు శ్రీధర్ అఖిల్ పీరోజీ నాయక్ కార్తిలాల్ కార్తిలాల్ దేవేందర్ నాయక్ రాజేందర్ నాయక్

## అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 14 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కించపరుస్తూ సోషల్ మీడియాలో సీఎం ఫోటోలను అగౌరపరిచేలా చిత్రీకరిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కొందరు బీఆర్ఎస్వీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో శుక్రవారం మెట్పల్లి పట్టణం లోని పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్పుల విజయ్ పటేల్, జగిత్యాల జిల్లా ఎన్ఎస్ యుఐ వైస్ ప్రెసిడెంట్ పోల్కం శివ, పట్టణ వైస్ ప్రెసిడెంట్ సమీర్, సర్పూర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజా అజీం, మండలఎన్ఎస్యూఐ అధ్యక్షుడు వాల్గోట్సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హోలీ వేడుకలు



చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 14 : మెట్ పల్లి పట్టణంలోని వాసవి గార్డెన్ లో శుక్రవారం ఘనంగా హోలీ వేడుకలు ఆటపాటలతో సరదాగా నిర్వహించారు. ఈ వేడుకలు ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోట సుమన్, ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎలిమి రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, దేవాలయ అధ్యక్షులు చాడ సురేష్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదార్నాథ్, విద్యా కమిటీ కార్యదర్శి బండారి సదా శివ కుమార్, వాసవి సేవాదళ్ కార్యదర్శి పుల్లూరి సనత్ కుమార్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చిటిమెల్ల శ్రీనివాస్, కమిటీల కార్యవర్గ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.


## ఘనంగా హోళీ సంబరాలు



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (14) : ఇబ్రహీంపట్నం మండలం లోని గ్రామలలో శుక్రవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళావేదిక వద్ద గ్రామస్తులు పెద్దలు పిల్లలు ప్రతి ఒక్కరు రంగు రంగుల కలర్స్ తో హోలీ సంబరాలు జరుపుకున్నారు.ఒకరినొకరు రంగులను చల్లుకుని ఆనందంలో మునిగితేలారు. ఆత్మీయ మిత్రులతో హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువజన సంఘాలు యువకులు మహిళలు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కమనీయం రమణీయం శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం

**-ఓడిబియ్యం సమర్పించిన మహిళలు**
**-ఆలయ మండపంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు**
**-ఆలయంలో బలిహరణ వేడుకలు,స్వామివారి పల్లకి సేవ**
**-ఆలయ కమిటీ, అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**
**-స్వామి వారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్న భక్తులు**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (14) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో ప్రతి సవత్సరం వార్షికంగా అతిపురతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు హెూలి కి ముడు రోజుల ముందు నుండి ప్రారంభమైయి. అంగ రంగ వైభవంగా జరుగుతాయి.శుక్రవారం గ్రామస్తులు దాతల సహకారం తో దేవలయకమిటీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యణం ఎర్పాట్లు చేయగా ఖానపుర్ వాస్తవ్యులు యజ్ఞ అర్చకులు చక్రపాణి నరసింహమూర్తి చార్యులు ల కరకములచే స్వామి వారి కళ్యణం జరిగింది. ముడు రోజులు గా స్వామి వారి అలయం లో లోక కళ్యణం కోసం జరుగుతున్న యజ్ఞం పుర్ణహృతి చేశారు.అనతరం అలయం లో అలయ బలిహరణ కార్యక్రమం నిర్వహించారు. అనతరం స్వామి వారిని ప్రత్యేక పల్లకి లో బజాబజంత్రిలతో ఎదుర్కొంటూ మండపంలో పంచామృత అభిషేకం నిర్వహించి వేదమంతుడు చరణ మధ్య , కల్యాణ మండపంలో కోలువుదిర్చి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మల కు కళ్యణం నిర్వహించారు. కళ్యణం అనతరం మహిళలు ఓడిబియ్యం సమర్పించారు. భక్తులు ప్రత్యేక మెక్కులు చెల్లించు కున్నారు. దేవలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. అలయం వేంకటేశ్వర స్వామి వారిని భక్తులులు ప్రత్యేక పుజలు నిర్వ హించారు. ఈకార్యక్రమంలో యామపుర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న , మాజీ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ,మాజీ ఎంపిటిసి లు దేశేట్టి మమత,పెంట లక్ష్మీ, అర్చకులు మంత్ర రాజం శ్రీనివాస్ చార్యులు, మంత్రరాజం జానకిరామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణా చార్యులు, సాముజి నవిన్ చార్యులు ,మంత్రరాజం శ్రీహరి చార్యులు,నాయకులు సున్నం సత్యం, పెంట లింబద్రి,నాంపల్లి వెంకటాద్రి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్ ,పోతరాజు శివరాజం, దేశేట్టి రాజరెడ్డిఅలయకమిటీ అధ్యక్షుడు బర్మ మల్లయ్య, ఉపాధ్యక్షుడు కోటగిరి శ్రీనివాస్,కోశాధికారి గుడ్ల శ్రీధర్,కత్రోజి సాయికృష్ణ ,కమిటీ సభ్యులు రాధరపు దేవదాస్,ఆరే వినయ్,తొపారపు ప్రభా కర్,రౌతు నర్సయ్య,సున్నం బుమన్న, దొనికెన గంగన్నదాసరి రాజు,రాసమల్ల లక్ష్మి రాజం,పాతర్ల రెడ్డి,సుంకిసాల ధర్మగౌడ్,మగ్గిడి గంగారాం,బుక్య దత్తద్రి,బండమీద బుచ్చన్న భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## అదృశ్యమైన మాజీ సింగరేణి కార్మికుడు నముండ్ల లక్ష్మయ్య



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 14 :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం అల్లీపూర్(రేగడి మద్దికుంట)గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు నముండ్ల లక్ష్మయ్య మంగళవారం సాయంత్రం అదృశ్య మయ్యాడు.వివరాల్లోకి వెళ్ళితే గోదావరిఖని పట్టణం లోని సింగరేణి సంస్థ7ఎల్.ఈ.పి బొగ్గు గనిలో పని చేస్తు 2013 లో పదవి విరమణ పొందాడు. పదవి విరమణ అనంతరం సొంతూరు అల్లీపూర్‌లో స్థిరపడ్డాడు. ఇటీవల అతని భార్య మరణించడం తో అల్లీపూర్ నుండి కమాన్ పూర్ మండలం లోని రొంపికుంట గ్రామం లో తన కూతురు పులిపాక పుష్ప ఇంటికి పది హేను రోజుల క్రితం వచ్చాడు. మార్చి 11న మంగళవారం సాయంత్రం 4:00 గంటల ప్రాంతం లో ఎవరికీ చెప్పకుండా ఏటో వెళ్ళిపోయాడు. కుటుంబ సభ్యులు కమాన్ పూర్ పోలీస్ లకు పిర్యాదు చేశారు.అతని ఆచూకీ తెలిసిన వారు. ఈ నెంబర్ 8712656523 కు సమాచారం అందించాలని కమాన్ పూర్ ఎస్సై తెలిపారు. కాగా కుటుంబ సభ్యుల నెంబర్ 7981756443, 7989574705 ల లో కూడా సంప్రదించాలని కోరారు.

## ఘనంగా నాగపెల్లి లక్ష్మీ నారసింహుడి రథోత్సవం



**-పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి**

**చురకలు,విలేఖరి, వెల్గటూర్, మార్చి 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట నాగపెల్లి లక్ష్మీ నారసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లోభాగంగా స్వామివారి రథోత్సవ జాతర అశేష భక్తజనుల హర్షద్వనుల మధ్య శుక్రవారం కన్నులపండు గగా జరిగింది.ఈ రథోత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అందం గా అలంక రించిన రథంపై శ్రీలక్ష్మి నారసింహుల ఉత్సవ మూర్థుల ను ఆశీనులను గావించి ఆలయ ప్రాంగణంలో తిరుగాడింప జేయ గా భక్తులు లక్ష్మీనారసింహుడిని దర్శించుకొని మొక్కులుతీర్చుకొన్నారు.బ్రహ్మోత్సవాల జాతరలో చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఐదు రోజులపాటు వేదంపండి తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హెూమాలు,అభిషేకాలతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ ఘనంగా నిర్వ హించించింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, అర్చకులు,పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నా రు.

## డబ్బులు డ్రా చేసిన వ్యక్తులపై కేసు నమోదు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 14 :** డబ్బులు డ్రా చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు మంథని సీఐ బి.రాజు పత్రిక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మంథని మండలం ధర్మారం (గద్దలపల్లి) గ్రామానికి చెందిన కందుకూరి లక్ష్మి తన కుమారుని ఖాతాలో నుండి తన ఎస్బిఐ ఖాతాలోకి గత సంవత్సరం ఏప్రిల్ 25 న రూ.4లక్షల 49 వెలను బదిలీ చేయించుకుంది.గత సంవత్సరం సెప్టెంబర్4 న డబ్బులు డ్రా చేసు కుందామని బ్యాంకు కు వెళ్లగా ఆమె ఖాతాలో డబ్బులు లేవని బ్యాంకు అధి కారులు తెలిపారు.కాగా బాధితురాలు మంథని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది.దింతో బ్యాంకు స్టేట్ మెంట్, టెక్నీకల్ ఆధారంతో నిందితులను పట్టుకున్నాము.సిద్దిపేట జిల్లా ప్రజ్ఞపూర్ కు చెందిన దామరకుంట అశోక్, గుండ్ర ప్రశాంత్ కుమార్ లుగా గుర్తించారు . సులభంగా డబ్బులు సంపాదించడంతో పాటు జల్సాలకు డబ్బులను వాడుకున్నారని నిందితులు నేరాన్ని ఒప్పుకున్నారు. ఈ నెల 13 న మంథని కోర్ట్ లో హాజరు పరచి రిమాండ్ కు తరలించాము అని సిఐ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఓటిపి లు, లింక్ లు వ్యక్తి గత సమాచారం చెప్పద్దని సైబర్ మోసాలు, ఎవరైన చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని సీఐ తెలిపారు. మంథని ఎస్ఐ రమేష్, కానిస్టేబుల్ లు ఉన్నారు.

## లక్ష్మీపూర్‌లో బస్సు షెల్టర్ నిర్మాణానికి హామీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 14 :** మంథని మండలంలో లక్ష్మీపురం వద్ద బస్ షెల్టర్ నిర్మిస్తానని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి హామీ ఇచ్చారు.శుక్రవారం ఆకస్మికంగా మంథనికి వచ్చిన చెన్నూరు ఎమ్మెల్యే డా.వివేక్ వెంకటస్వామి ని లక్ష్మీపురం ప్రజలు కలిశారు.తమ గ్రామం బస్ స్టాప్ వద్ద బస్ షెల్టర్ లేక బస్ కొరకు ఎండలోనే నిరీక్షించవలసిన పరిస్థితి ఉందని తెలిపారు. ప్రజలు వేచి ఉండడానికి ఒక బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందించారు.వెంటనే స్పందించిన వివేక్ వెంకటస్వామి బస్సు షెల్టర్ నిర్మాణం కోసం ఎస్టిమేట్ కాపీ వేసుకొని అందజేయవలసిందిగా తెలియజేశారు. తాము కోరిన వెంటనే బస్సు షెల్టర్ నిర్మాణానికి అంగీకరించిన చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి లక్ష్మీపురం ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు

**-రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 14 :** తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం హెూలీ సందర్భంగారంగుల పండగ హెూలీ స్నేహం, ఐక్యత, ఆనందానికి ప్రతీక. మీ జీవితంలోని ప్రతి క్షణం హెూలీ పండగలా రంగుల సమ్మేళనంగా మారాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి ఈ రంగుల పండగను ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ, అందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.